క్లుప్తంగా

విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి



విద్యార్థులకు కళ్లజోళ్లు అందజేస్తున్న దాతలు

పొన్నలూరు: ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని డాక్టర్ ఆర్‌వీఎల్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని విప్పగుంట జెడ్పీ పాఠశాల్లో విద్యార్థులకు గురువారం ఆరోగ్య, నేత్ర పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్న వయస్సులోనే కంటి చూపు సమస్యతో బాధపడుతున్నారన్నారు. దాత హనుమంతురావు తోడ్పాటుతో ప్రభుత్వ పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన ఉచితంగా కళ్లజోళ్లు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎన్. శివరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సోషల్ ఆడిట్



రికార్డులు సిద్ధం చేస్తున్న సోషల్ ఆడిట్ బృందాలు

సీఎస్‌పురం: ఉపాధి హామీ పథకంలో మండలంలో జరిగిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించనున్నట్లు ఏపీఓ సుబ్బారావు తెలిపారు. ఆ మేరకు సోషల్ ఆడిట్ డీఆర్పీలు సోషల్ ఆడిట్ నిర్వహణకు ఉపాధి హామీ పథకం కార్యాలయంలో రికార్డులు సిద్ధం చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం లేదా శనివారం నుంచి సోషల్ ఆడిట్ బృందాలు గ్రామాల్లో విచారణ చేపడతారని సోషల్ ఆడిట్ ఎస్ఆర్‌పీ నిలకంఠ తెలిపారు.

అనుమతి లేకుండా వెంచర్లు వేస్తే చర్యలు

కనిగిరి రూరల్: అనుమతి లేకుండా వెంచర్లు వేసినా, ప్రభుత్వ భూములు ఆక్రమించినా చట్టపరమైన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు హెచ్చరించారు. స్థానిక కార్యాలయంలో వార్డు రెవెన్యూ, ప్లానింగ్ సెక్రటరీలకు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ నారాయణరావు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అనుమతి లేని వెంచర్లపై ప్రతి బుధ, శనివారాల్లో నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ వాగు పోరంబోకులను గుర్తించి నోటీసు బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. టీపీఓ వివేకానందకుమార్, రెవెన్యూ, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

నర్సరీలో 50 వేల మొక్కల పెంపకం



ప్రభుత్వ వన నర్సరీలో పెంచుతున్న మొక్కలు

హనుమంతునిపాడు: మండల పరిధిలోని హాజీపురం వన నర్సరీలో మొక్కలు పెంపకానికి నారు పోసి సిద్ధం చేస్తున్నారు. ఈ ఏడాది ప్రభుత్వ వన నర్సరీలో మద్ది, వేప, నేరెడు, ఉసిరి, సీతాఫలం, మారేడు, నెమలి నార, రాగి, కరేపాకు, తదతర అడవి మొక్కలు 50 వేల పెంచేందుకు సంచులు తయారు చేశారు. నారు వేసి పెంచుతున్నారు. ఎవెన్యూ ప్లాంటేషన్ కింద జగనన్న కాలనీలు, రోడ్లకు ఇరువైపులా, చెరువు, కుంటలు గట్లపైన నాటేందుకు మొక్కలు పెంచుతున్నట్లు నిర్వాకసులు తెలిపారు. ఈ ఏడాది ముందుగానే మొక్కలు పెంపకానికి నారు వేసి పెంచుతున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

నేడు మాలకొండలో బహిరంగ వేలం

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన తలనీలాలకు సంబంధించిన బహిరంగ వేలంపాట ఈ నెల 17న కొండ మీద ఉన్న కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు ఆలయ కార్యానిర్వాహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. పాటలో పాల్గొనదలిచిన వారు దేవస్థానానికి రూ.25లక్షలు దరావత్తు చెల్లించి పాల్గొనాలన్నారు. వేలం పాటలో పాల్గొన్న దలిచిన వారంతా హిందువులై ఉండాలని తెలిపారు. పాట దక్కించుకున్న వ్యక్తి దేవస్థానం నిబంధనల ప్రకారం సగం మొత్తం చెల్లించాలన్నారు.

అమరజీవి త్యాగం మరవలేనిది



కందుకూరులో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తు వైఎస్సార్ సీపీ నేతలు



కనిగిరిలో పొట్టి శ్రీరాములకు నివాళులర్పిస్తున్న నేతలు



టంగుటూరు గ్రంథాలయంలో..

కందుకూరు: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సీతారామయ్య నివాళులర్పించారు. నేటి యువతకు ఆయన ఒక ఆదర్శవంతమైన నేత అని కొనియాడారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. ఓగూరు వద్ద వైఎస్సార్ ఉద్యానవన కాలేజీలో అధ్యాపకులు, విద్యార్థులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రా ఏర్పాటుకు పునాదులు వేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం శిరీష తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు అర్బన్: అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములును ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలన్నారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా బీసీఎస్ అధ్యక్షుడు ఎస్‌కె. రఫీ, జనార్ధనస్వామి దేవాలయం చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, సర్పంచ్ ఆవులమాధవరావు, కె. రఫీ, చక్కా వెంకటకేశవరావు, పబ్బిశెట్టి శివ, గణేషం గంగిరెడ్డి, మురారిశెట్టి శ్రీకాంత్, మాజీ ఏఎంసీ చైర్మన్ తోకల కొండయ్య, ఇంటూరి మాధవరావు, తొట్టెంపూడి శ్రీనివాసులు, ఇంటూరి హరిబాబు , గేరా మనోహర్, నగ్గళ్ల నారయ్య, పాశం కొండయ్య, అల్లూరయ్య, స్వామి, చనమాల కోటేశ్వర రావు, రహీం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. కందుకూరు ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ మహిళల ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించారు. మురారిశెట్టి శ్రీకాంత్, మోదడుగు వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకట సుబ్బారావు అప్పల మధు, కనమర్లపూడి మురళి, కొత్త వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎస్ మనోహర్ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు.

గుడ్లూరు: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు కొండయ్యశెట్టి, కోశాధికారి గరటయ్య, కార్యదర్శి అమరా మాల్యాద్రి, వాసవీసేవాదళ్ అధ్యక్షుడు ఇన్నమూరి సుధాకర్, యూత్ అధ్యక్షుడు సాయి, నేత్రపురి సేవాసమితి అధ్యక్షుడు చిన్నలు బస్టాండ్ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించారు. రూ కృషి చేయాలన్నారు.

లింగసముద్రం: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సుధాకరరావు, రెవెన్యూ సిబ్బంది నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కన్వీనర్ పి.తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఆర్ఐ హనుమాయమ్మ, సర్పంచ్ పులి పెదరాఘవులు, మాజీ సర్పంచ్ నోటి వెంకటేశ్వర్లు, బత్తిన మధు, కొల్యాపల్లి శ్రీకాంత్, కిలారి సురేంద్ర, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు స్ఫూర్తి ఆదర్శనీయం

కనిగిరి రూరల్: అమరజీవి పొట్టి శ్రీరాములు పోరాట స్ఫూర్తి ఎందరికో ఆదర్శనీయమని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో గురువారం పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో పొట్టి శ్రీరాములు పాత్ర ప్రశంసనీయమన్నారు. ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడని కొనియాడారు. వైస్ చైర్మన్ పులిశాంతి గోవర్ధన్ మాట్లాడుతూ స్వభాషా రాష్ట్రం కోసం ఆత్మార్పణకు పూనుకున్న యోధుడు పొట్టి శ్రీరాములు అని కీర్తించారు. తొలుత పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైస్ చైర్మన్ మాణిక్యరావు, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాతరెడ్డి, మండల కన్వీనర్లు సంగు సుబ్బారెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ఇతర నేతలు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: తెలుగు రాష్ట్ర కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు అన్నారు. స్థానిక మున్సిపల్ ఆఫీసులో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. మేనేజర్ ప్రసాద్, టీపీఓ వివేకానందా, ఆర్ఐ అర్జున్ రావు, లావణ్య, పూర్ణిమా, చెన్న కేశవులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గార్లపేటరోడ్డులోని వృద్ధాశ్రమంలో మదర్‌థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. తొలుత మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కోర్ట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పాశం పిచ్చయ్య, సేవాసమితి నాయకులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. మదర్‌థెరిస్సా సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ నాయబ్ రసూల్, పి. అరుణోధర్, కో ఆప్షన్ సభ్యుడు అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.

పామూరు: పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు స్థానిక వాసవీకన్యకాపరమేశ్వరి దేవస్థానంవద్ద వాసవీక్లబ్స్, ఆర్యవైశ్యసంఘం, బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్యసంఘం మండల అధ్యక్షుడు యేల్చూరి బాలకొండలు, బీజేపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేవీ రమణయ్య, వాసవీక్లబ్ అధ్యక్షుడు డీవీ మనోహర్ శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దరిశి మస్తాన్‌రావు, కోటా సురేష్, శేగు క్రిష్ణయ్య, బచ్చు ఝాన్సీ, ముప్పసాని రాఘవ పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

మద్రిపూడి: అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతిని గురువారం మద్రిపూడి జెడ్పీ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని పొట్టిశ్రీరాములు, మహాత్మ గాంధీ విగ్రహాలకు వైఎస్సార్ సీపీ బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల పంచాయతీరాజ్ వింగ్ జోనల్ ఇన్‌చార్జి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి నివాళులర్పించారు. అమరజీవి పోరాట పటిమను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ ఎస్‌కే నాగూర్‌వలి, ఏవో ఎస్‌కే ఖాశింపీరా, కోఆప్షన్ సభ్యుడు కోంద్రు ఇజ్రాయిల్, ప్రధానోపాధ్యాయులు ఉయ్యాల శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టంగుటూరు: స్థానిక గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు జయంతిని లైబ్రేరియన్ గుమ్మడి వర్ధనరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టిశ్రీరాములు ప్రాణ త్యాగం చేశారని కొనియాడారు. పాఠకులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

పీసీపల్లి: ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధకుడు పొట్టిశ్రీరాములు జయంతి స్వగ్రామమైన పడమటిపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల శాంతిరామ్ మెడికల్ కాలేజ్, ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతమైంది. ఇందులో 35 మంది కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 14 మందికి కంటి ఆపరేషన్‌లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం స్థానిక ఉన్నత పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పొట్టిశ్రీరాముల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుడు పొట్టిశ్రీరాములని, ప్రతి ఒక్కరూ ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొట్టిశ్రీరాములు అభిమానసంఘం నాయకులు నాగాంజనేయులు, హేమంత్‌కుమార్, వ్యాణిజ్యవిభాగం నాయకులు శివరామాంజనేయులు, శానం శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు జి.మాల్యాద్రి, ఎన్‌సీసీ అధికారి జీవీ మాల్యాద్రి తదితరులు ఉన్నారు.



పామూరులో నివాళులర్పిస్తున్న నాయకులు, వాసవీక్లబ్స్ సభ్యులు



పడమటిపల్లిలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు



మద్రిపూడిలో పొట్టిశ్రీరాములు, గాంధీ విగ్రహాలకు ఎంపీపీ వెంకటరెడ్డి నివాళి



కందుకూరు: అమరజీవి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ సీతారామయ్య



గుడ్లూరులో నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు

నవధాన్యాల సాగు.. నేలతల్లికి బాగు



ప్రకృతి సాగు గురించి రైతులకు వివరిస్తున్న విజయలక్ష్మి

టంగుటూరు: నవధాన్యాల సాగుతో భూమి సారవంతంగా మారుతుందని, తద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయాధికారి విజయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని కొణిజేడు గ్రామంలో రైతు సాధికార సంస్థ ఏపీసీఎన్‌ఎఫ్ ఆధ్వర్యంలో మహిళా రైతు గీత తన ఎకరం పొలంలో వరి కోత అనంతరం 30 రకాల విత్తనాలను గుళికల రూపంలో గురువారం వెదజల్లింది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయాధికారి మాట్లాడుతూ.. పొలంలో చల్లిన విత్తనాలు వర్షం పడిన తర్వాత మొలకెత్తుతాయని, 45 రోజుల అనంతరం పశువుల మేతగా ఉపయోగించుకోవచ్చన్నారు. లేదంటే భూమిలో కలియదున్నితే భూసారం పెరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తే కలిగే ప్రయోజనాలను గ్రామ రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఐసీఆర్పీలు శృతి, మరియమ్మ, రాఘవయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

అజాత శత్రువు మాల్యాద్రి చౌదరి



మాల్యాద్రిచౌదరికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పామూరు: పామూరుకు చెందిన సీనియర్ నాయకుడు, జెడ్పీటీసీ మాజీసభ్యుడు బొల్లా మాల్యాద్రి చౌదరి (60) సంతాప సభ గురువారం ఆయన నివాసం వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ, టీడీపీ, బీజేపీ, సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం ఆయన సతీమణి బొల్లా మహాలక్ష్మి, కుమారుడు బొల్లా నరసింహారావులను పరామర్శించి అండగా ఉంటామన్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వైఎం ప్రసాదరెడ్డి, ఎంఎం కొండయ్యయాదవ్, గూడూరి ఎరిక్షన్‌బాబు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధన్, పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, అంబటి కొండారెడ్డి, ఏలూరి వెంకటేశ్వర్లు, పువ్వాడి రామారావు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతుసంఘం అధ్యక్షుడు కందుల శ్రీనివాసరెడ్డి, ఇర్రి కోటిరెడ్డి, బోయళ్ల నారాయణ రెడ్డి, గోళ్ల వెంకటేశ్వర్లు ఉన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ సరితా ప్రసాద్‌రెడ్డి

కనిగిరి రూరల్: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని ఏఎంసీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఏపీ మార్క్‌ఫెడ్, ఆర్‌బీకేల ద్వారా పంట కొనుగోలుకు చాకిరాల రామలింగేశ్వర సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కేంద్రాన్ని గురువారం స్థానిక మార్కెట్ యార్డ్ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ సరితారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటున్నట్లు చెప్పారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం దళారీ వ్యవస్థ నిర్మూలనకు రైతు పండించిన పంటను నేరుగా ఆర్‌బీకేల ద్వారా కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తోందన్నారు. వైఎస్సార్ రైతు బీమా పథకం ద్వార పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకుంటున్నట్లు తెలిపారు. సర్పంచ్ లూకా, సొసైటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఏడీఏ వెంకటరమణ, ఏఓ శిల్పా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఏడుగురు విద్యార్థులు గైర్హాజరు

సీఎస్‌పురం: ఇంటర్మీడియెట్ రెండో సంవత్సర పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో విద్యార్థులు పరీక్షలు రాశారు. పరీక్షలను స్క్వాడ్ అధికారి లాబా గురువారం తనిఖీ చేశారు. పరీక్షలకు 79 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ఏడుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్షల చీఫ్ అధికారి కె.సజన తెలిపారు.

చిల్లచెట్ల తొలగింపుపై ఫిర్యాదు



ఏటి పోరంబోకు భూమిలో చెట్లు కొడుతున్న దృశ్యం

ఉలవపాడు: మండల పరిధిలోని ఆత్మకూరులో ఏటి పోరంబోకు భూమిలో చిల్లచెట్లు తొలగించి విక్రయిస్తున్నట్లు స్థానికులు గురువారం అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 300, 303 లోని ఏటి పోరంబోకు భూమిలో సుమారు 20 ఎకరాల్లో చిల్ల చెట్లు గత ఐదు ఏళ్లుగా పెరిగి ఉండగా వాటిని కొందరు వచ్చి కొట్టుకుంటున్నారు. ఈ సమయంలో గ్రామస్తులు గ్రామ పంచాయతీ కార్యదర్శి, వీఆర్ఓ తహశీల్దార్, సబ్ కలెక్టర్ లకుఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యదర్శి వచ్చి వీటిని కొట్టవద్దు అని చెప్పి వెళ్లారు అయినా చెట్లను కొట్టి తీసుకెళ్తుండడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిలో ఇలా చెట్లను కొట్టడం ఏంటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

ఆధార్ అనుసంధానం చేయించుకోవాలి

హనుమంతునిపాడు: ఓటుకు ఆధార్ అనుసంధానాన్ని నెలాఖరు నాటికి చేయించుకోవాలని తహసీల్దార్ ఎస్ హరిబాబు తెలిపారు. ఇప్పటి వరకు 71 శాతం ఓట్లు ఆధార్ అనుసంధానం అయ్యాయన్నారు. సచివాలయ పరిధిలో సంబంధిత బూత్ లెవల్ అధికారిని కలిసి అనుసంధానం చేయించుకోవాలని కోరారు.

కొండపిలో 83 పొగాకు బేళ్లు తిరస్కరణ



టంగుటూరులో వేలాన్ని పర్యవేక్షిస్తున్న శ్రీనివాసరావు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో గురువారం 83 బేళ్లను వ్యాపారులు వివిధ కారణాలతో తిరస్కరించారు. వేలం కేంద్రం పరిధిలోని జువ్విగుంట, అయ్యపరాజుపాలెం, తంగెళ్ల, జాళ్లపాలెం, పీరాపురం గ్రామాల రైతులు 1036 బేళ్లను తీసుకురాగా 910 కొనుగోలయ్యాయి. అత్యధిక ధర కేజీ రూ.200, అత్యల్ప ధర రూ.190, సరాసరి ధర రూ.198.22 పలికిందని వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో గురువారం 73 పొగాకు బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. పొందూరు గ్రామానికి చెందిన రైతులు 741 బేళ్లను వేలానికి ఉంచగా 657 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర రూ.200, కనిష్ట ధర రూ.170, సరాసరి ధర రూ. 191.89 పలికింది. వేలంలో 11 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

కందుకూరు: పొగాకు వేలం ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. వేలంలో కేజీ పొగాకు అత్యధిక ధర రూ.200 వద్ద మార్కెట్ స్థిరంగా కొనసాగుతుంది. గురువారం వేలంలో కందుకూరు–1వ వేలం కేంద్రంలో 681బేళ్లను వేలానికి ఉంచగా 636 బేళ్లు, కందుకూరు–2 వేలం కేంద్రంలో 635 బేళ్లు ఉంచగా 580 బేళ్లు అమ్ముడుపోయాయి. రెండు వేలం కేంద్రాల్లోనూ కేజీ పొగాకు అత్యధిక ధర రూ.200 లభించగా, కనిష్ట ధరలు వరుసగా రూ.195, రూ.180 వచ్చాయి.

ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత



టంగుటూరులో విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఎస్సై ఖాదర్‌బాషా, సిబ్బంది

పొన్నలూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్సై దాసరి రాజారావు పేర్కొన్నారు. గురువారం పరీక్ష కేంద్రం వద్ద ఎస్సై ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. తెలుగు పరీక్షకు 90 మందికిగాను ముగ్గురు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ ఎస్‌కే రషీద్ తెలిపారు.

టంగుటూరు: స్థానిక పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభంయ్యాయి. సంస్కృతం, తెలుగు పరీక్షలు నిర్వహించగా 101 మందికిగాను 98 మంది విద్యార్థులు హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ లక్ష్మణరావు తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ఆర్ఐఓ సైమన్ విక్టర్, డీఈసీ మెంబర్ స్వరూపరాణి, డిపార్టుమెంటల్ అధికారి శ్రీకాంత్‌వర్మ పరిశీలించారు. తొలుత ఎస్సై ఖాదర్ బాషా తన సిబ్బందితో కలిసి విద్యార్థులను తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



రైతులతో మాట్లాడుతున్న ఏఓ రాము

కొండపి: ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ వి.రాము సూచించారు. స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద గురువారం రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రబీ 22–23లో సాగు చేసిన పంటల ఈ–క్రాప్ నమోదు పూర్తయిందని తెలిపారు. ఈ నెల 17వ తేదీ వరకు జాబితా నోటీస్ బోర్డులో అందుబాటులో ఉంటుందన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆర్ కోటరాజు, పంచాయతీ కార్యదర్శి బి.అంకయ్య, గ్రామ వ్యవసాయ సహాయ మండలి అధ్యక్షులు ఆరికట్ల హరి నారాయణ, వీఏఏ టీవీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.